వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 122
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
ఫిబ్రవరి 03, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




7లో..

## విశ్వసనీయతకు మారుపేరు.. గడ్డం లక్ష్మీనారాయణ

- విద్యుత్ సంస్థలో విశిష్ట సేవలు
- తన పనీతీరే ఆయనకు ప్రత్యేక గుర్తింపు
- కష్టపడి పైకి ఎదిగిన తీరు ఆదర్శనీయం
- సేవాకార్యక్రమాల్లోను ముందు
- 75వ వసంతం సదర్భంగా ప్రత్యేక కథనం

# చైతన్యం రగిల్చిన.. యుద్ధభేరి

- సభ సక్సెస్ తో నూతనోత్తేజం
- హనుమకొండలో గర్జించిన నేతలు
- ఓట్లు మావే.. సీట్లు మావే అంటున్న బీసీలు
- కేంద్ర, రాష్ట్ర నాయకుల హాజరుపై హర్షం
- దేశం చూపు బీసీ ఉద్యమం వైపు



హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన బీసీ రాజకీయ యుద్ధభేరి దద్దరిల్లింది. ఓట్లు మావే.. సీట్లు మావే అంటూ బీసీలు గర్జించారు. అనుకున్నట్లుగానే సభకు లక్షలాదిగా తరలిరావడంతో బీసీల్లో నూతనోత్తేజం నెలకొంది. ఓరుగల్లులో యుద్ధభేరి వాతావరణం కనిపించింది. దారులన్నీ సభవైపే అన్నట్లుగా సాగింది. చీమల పుట్టలాగా తరలివచ్చిన బీసీలతో సభా ప్రాంగణమంతా నిండిపోయింది.

- వరంగల్ వాయిస్, హనుమకొండ

వివరాలు2లో..








8లో..

## తెలంగాణపై కేంద్రం వివక్ష సరికాదు


- అశోక జంక్షన్ లో కాంగ్రెస్ భారీ నిరసన
- బీజేపీ తీరు మారకుంటే పోరాటాలే

## కబ్జాలపై కలెక్టర్ కు కంప్లైంట్

- పద్మశాలీలను ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు
- అండగా నిలిచిన పద్మశాలి జిల్లా కమిటీ
- వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్



2లో..



8లో..

## జ్ఞాన సరస్వతి పీఠంలో అక్షరాభ్యాసాలు

- వసంత పంచమి వేళ పోటెత్తిన భక్తులు

# చైతన్యం రగిల్చిన.. యుద్ధభేరి



- సభ సక్సెస్ తో నూతనోత్తేజం
- హనుమకొండలో గర్జించిన నేతలు
- ఓట్లు మావే.. సీట్లు మావే అంటున్న బీసీలు
- జాతీయ, రాష్ట్ర ఉద్యమ నాయకులు పాల్గొనడంపై హర్షం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన బీసీ రాజకీయ యుద్ధభేరి దద్దరిల్లింది. ఓట్లు మావే.. సీట్లు మావే అంటూ బీసీలు గర్జించారు. అనుకున్నట్లుగానే సభకు లక్షలాదిగా తరలిరావడంతో బీసీల్లో నూతనోత్తేజం నెలకొంది. ఓరుగల్లులో యుద్ధభేరి వాతావరణం కనిపించింది. దారులన్నీ సభవైపే అన్నట్లుగా సాగింది. చీమల పుట్టలాగా తరలివచ్చిన బీసీలతో సభా ప్రాంగణమంతా నిండిపోయింది.

వందకు పైగా గల బీసీ కులాలు తీన్మార్ మల్లన్న సారథ్యంలో ఏర్పాటు చేసిన ఈ సభలో బీసీలు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తమ వాటాకై గర్జించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరు కాగా తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యులు విల్సన్, బీసీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, రాష్ట్ర మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాజ్య సభ సభ్యులు, బీసీ ఉద్యమ నిర్మాత ఆర్ క్రిష్ణయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జమాతే ఇస్లామి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంకేఎం జాఫర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రిష్ణ గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు.

### బీసీలకు తీరని అన్యాయం...

రాష్ట్రంలో గడిచిన 77 సంవత్సరాలుగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతుంది. గొర్రెలు, బర్రెలు, ఇండ్లు, స్థలాల కోసం అగ్రవర్ణాల నాయకులను అడుక్కుంటూ బీసీలు బిక్షగాళ్లలా బతుకుతున్నారని బీసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభా 60 శాతం పైగా ఉన్నా కూడా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో వివక్షకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు అన్యాయం జరుగుతున్నదని తెలిసినా ఆయా రాజకీయ పార్టీలలోని బీసీ నాయకులు స్పందించడం లేదని, ఆత్మ పరిశీలన చేసుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ వర్గాల కోసం పని చేస్తున్నదని, బీసీల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం కొట్లాడి సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

### కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి..

ఈ సభా వేదిక నుంచి బీసీ నాయకులంతా కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూ ఎస్ బిల్లును రద్దు చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభకు జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షత వహించగా వివిధ సంఘాల నాయకులు ఈగ మల్లేషం, సురేష్ యాదవ్, ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, బోనగాని యాదగిరి గౌడ్, చాపర్తి కుమారస్వామి, తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ, ఎం.కుమార్ యాదవ్, వేణుగోపాల్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





### చరిత్ర సృష్టించిన బీసీ యుద్ధభేరి

**- కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్**

కాకతీయుల గడ్డలో జరిగిన బీసీ యుద్ధభేరి చరిత్ర సృష్టించింది. ఈ సభ చారిత్రాత్మకంగా నలిచిపోవడమే కాక బీసీల్లో ఆత్మస్థైర్యం నింపింది. ఓట్లు మావే.. సీట్లు మావే నినాదం వెనుకబడిన వర్గాల్లోకి చొచ్చుకెళ్లింది. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని నినదించింది. బీసీ ఉద్యమం అంటే.. అల్లాటప్పా కాదని తేల్చిచెప్పింది. ఎస్సీ, ఎస్టీలు, బీసీలు ఏకమైతే రాజ్యాధికారం చాలా సులువని ఈ సభ రుజువు చేస్తోంది. బీసీల ఐక్యతకు తొలి అడుగు వరంగల్ బీసీ రాజకీయ యుద్ధభేరితో పడింది. ఈ సభను విజయవంతం చేసిన బీసీ కుల సంఘాలకు, పెద్దలకు, బీసీ రాజకీయ ఉద్దండులకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు.

# కబ్జాలపై కలెక్టర్ కు కంప్లైంట్

- పద్మశాలీలను ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు
- అండగా నిలిచిన పద్మశాలి జిల్లా కమిటీ
- వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మేడం మేము వారి ఆగడాలతో బతకలేకపోతున్నాం, ఇక ఇబ్బందులు పడలేం, భూ కబ్జాదారులతో మేము తట్టుకోలేకపోతున్నాం మాకు మీరే న్యాయం చేయాలంటూ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం బీసీ కాలనీకి చెందిన పద్మశాలి కులస్తులు సోమవారం హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్యకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో నేరుగా ఆమెను కలిసిన బీసీ కాలనీకి చెందిన పద్మశాలి కులస్తులు కాలనీలో జరుగుతున్న అక్రమ భూకబ్జాలు, పద్మశాలి కులస్తులపై వేధింపులు, వారి ఆగడాలపై లిఖిత పూర్వక ఫిర్యాదుతో పాటు కలెక్టర్ కు తమ గోడును వినిపించారు. 1987లో 122 మంది పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం రెండు గుంటల చొప్పున 14 ఎకరాలను కేటాయించి పట్టాలు పంపిణీ చేస్తే కొద్ది సంవత్సరాలుగా కమలాపూర్ లోని ఎస్సీ కులానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి భూమి మాది అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి ఇబ్బందులు తట్టుకోలేక మానసిక వేదనకు గురవుతున్నామని, మాకు చావే శరణ్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడంతో పాటు, కబ్జాకు గురైన స్థలాలను సేకరించి బాధిత కుటుంబాలకు అందించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ పద్మశాలీల భూ కబ్జాల సమస్యకు అఖిలభారత హనుమకొండ పద్మశాలి జిల్లా కమిటీ అండగా నిలిచింది. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కబ్జా దారులపై చర్యలు తీసుకోకుంటే కమలాపూర్ లో పోరాటం చేస్తామని, నిరుపేద పద్మశాలి కులస్తులకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తామని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల నరేందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని, చర్యలకు వెనుకాడిన యెడల పద్మశాలి కులస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వెంగళ వేణుగోపాల్, గజ్వేల్ రవీందర్, వావిలాల మురళి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



# ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

### వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, క్రైం :** క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్ లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హజరై పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహయ సహకారాలను అందజేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కబరుస్తారని సీపీ ఆశభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు నాగయ్య, పార్థసారథి, సురేంద్ర, మధుసూధన్, అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, ఫిబ్రవరి 03 2025

# బాధిత కుటుంబీకుల రిలే నిరాహార దీక్ష

● మద్దతు తెలిపిన షేక్ సాబీర్ అలీ, అంబాల రాజు



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** ప్రభుత్వ భూములు కబ్జాకు గురైతే కాపాడలేని రెవెన్యూ, పోలీసు వారు లంచాలకు కక్కుర్తి పడి ప్రైవేట్ భూముల విషయంలో జోక్యం చేసుకుంటున్నారని సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలీ, దళిత సంఘం నాయకులు అంబాల రాజు మండిపడ్డారు. సోమవారం కాటిపల్లి లక్ష్మి కుటుంబ సభ్యులు రిలే దీక్షలకు దిగగా వారికి మద్దుతు తెలిపిన వీరు మాట్లాడుతూ బాధితుల సొంత స్థలమైన సర్వే నంబర్ 465/b/4లో రిలే దీక్షలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారికి జరిగిన అన్యాయం పట్ల గత ఐదు రోజుల క్రితం మీడియా ముఖంగా బహిర్గత పరుచుకున్న తర్వాత సంబంధిత భూ ఖబ్జాదారుడైన పోలీసు మాజీ అధికారి ఏనుగు జయపాల్ రెడ్డి వీరికి సంబంధించిన భూమి లోపల మొరాన్ని తరలించి అక్రమ కట్టడం నిర్మించే ప్రయత్నం చేయడం జరిగిందని ఆవేదన వ్యక్త చేశారు. ఇందులో సదరు కబ్జాదారుడికి స్థానికంగా ఉన్న చోటామోటా నాయకులు సహకరిస్తున్నారని పేర్లతో పాటు బహిర్గత పరచడం జరిగింది. ఈ విషయమై సామాజిక కార్యకర్త షేక్ సాబిర్ అలీ మాట్లాడుతూ హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో మరీ ముఖ్యంగా జమ్మికుంట వ్యాప్తంగా కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన విషయాన్ని ఉన్నత అధికారులను కలిసి ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం బాధిత కుటుంబానికి కోర్టు ద్వారా పూర్తి ఆధారాలు రెవెన్యూ పరంగా పూర్తి అనుమతులు ఉన్నప్పటికీ వెంటవెంటనే స్పందించడం చూస్తే పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. ఈ ఘటనపై అధికారులు, ప్రభుత్వం, స్థానిక మంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ దీక్షలకు హాజరైన దళిత నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న కిందిస్థాయి పోలీస్ అధికారులను పై స్థాయి పోలీస్ అధికారులు ప్రోత్సహించబట్టే భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. ఈ ఘటనలో నిజనిజాలను పరిశీలించాలంటే దీనిపైన ప్రభుత్వం వెంటనే స్పందించి సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బాధిత కుటుంబానికి అండగా ముఖ్యమంత్రిని పాదయాత్ర ద్వారా కలిసి ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఇంజినీరింగ్ కాలేజీలో నీటి ఎద్దడి

## నిరసనగా విద్యార్థుల రాస్తారోకో



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో మంచి నీటి సమస్యను పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలంటూ విద్యార్థులు ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ యూల ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులను బహిష్కరించి రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. విద్యార్థులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని సునందిని మాట్లాడుతూ కళాశాలలో మంచినీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. రెండు మూడు రోజులకోసారిస్నానం చేసే దౌర్భాగ్య పరిస్థితులు దాపురించాయని, దూర ప్రాంతాల నుంచి బకెట్లతో నీళ్లు తెచ్చుకుంటూ మెట్ల మీద నుంచి జారిపడి గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే వసతి భవనంలో ఇంజినీరింగ్, వైద్య కళాశాల విద్యార్థినిలు ఉండడం వల్ల అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కళాశాలలో సరైన హాస్టల్ వసతి కూడా లేదని, కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా కరువయ్యాయన్నారు. సమస్యలపై కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కళాశాలలో మౌలిక వసతులు కల్పించి, మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, తెలంగాణ ప్రజలు బీజేపీని ఇక ఎప్పటికీ క్షమించరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపట్టారు. తెలంగాణ పీసీసీ ఆదేశాల మేరకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే ఈ బడ్జెట్ కేటయించినట్టు ఉందని విమర్శించారు. దేశ బడ్జెట్ బీహార్ ఎన్నికల కోసమే అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉండి కూడా, తెలంగాణకు పెద్ద గాడిద గుడ్డు తీసుకొచ్చారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తెలంగాణకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, బాసని చంద్రప్రకాష్, మారేపల్లి రవీందర్, చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, మరపెల్లి కటయ్య, మారపల్లి రాజేందర్, భాషని శాంతా రవి, చింతల రైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కాశిబుగ్గలో వసంత పంచమి వేడుకలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** సరస్వతి అమ్మవారి జన్మదిన వసంత పంచమి సందర్భంగా సోమవారం వరంగల్ నగరంలోని స్టాండర్డ్ హైస్కూల్ లో అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు, కొంతమంది తల్లిదండ్రులు, 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృత ప్రొఫెసర్ జయ వీర్రాజు చేతుల మీద అక్షరాభ్యాస కార్యక్రమం చేశారు. సరస్వతి పూజలో పాల్గొన్న అతిధులు సైకాలజిస్ట్ రమాదేవి, ప్రముఖ బిల్డర్ విరూపాక్ష లింగ, మాజీ గ్రీన్ మార్కెట్ చైర్మన్ టి.రవీందర్ బాబు, మెడికల్ విభాగం దయాకర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణంరాజు మాట్లాడుతూ వసంత పంచమి రోజున చాలామంది తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించాలనే భావన ఉంటుంది.

# వాటర్ ట్యాంక్ ఎక్కిన రైతులు



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** మండలంలో తమ పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలంటూ నారాయణపురం గ్రామ రైతులు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రవి మాట్లాడుతూ తమ పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటూ పట్టాదారులుగా యాజమాన్య హక్కులు కలిగి ఉన్న భూమి, నవీకరణ సమయంలో అధికారుల తప్పిదంతో అటవీ భూమిగా నమోదైందని, ధరణి పోర్టల్ లో కూడా అటవీ భూమి గానే నమోదు చేశారని దీంతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర సర్వే నిర్వహించి సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టినా ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, లేని ఎడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# బీభత్సం సృష్టించిన కారు

▪ ఆటో, బైకులపైకి దూసుకెళ్లిన కారు

▪ ఏడుగురికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కారును అతి వేగంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనాలపై దూసుకెళ్లి బీభత్సం



సృష్టించిన ఘటనలో ఏడుగురు వ్యక్తులు గాయపడిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఈదులపూసపల్లి రహదారిలో చోటు చేసుకుంది. మహబూబాబాద్ నుంచి కారు అతివేగంగా కేసముద్రం వైపు వెళ్తూ.. అటు నుంచి మహబూబాబాద్ కు వస్తున్న ఆటో, రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొని చెట్టును ఢీ కొట్టి బీభత్సం సృష్టించింది. ప్రమాదం జరిగిన అనంతరం కారు డ్రైవర్ వాహనాన్ని ప్రమాదం జరిగిన చోటనే వదిలి పరారయ్యారు. ఆటో, ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న తండ్రి బానోత్ సురేష్, కుమారుడు జయవర్ధన్, కూతురు భూమిక, ఆటో డ్రైవర్ రవీందర్, కాశమ్మ, రామరాజు, ప్రశాంత్, వెంకన్న అనే ఏడుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ ఏడుగురిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రుల బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కారు డ్రైవరు పరార్ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు



# నల్లెల రాజన్నకు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నల్లెల రాజన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా బీఎల్ఎఫ్ వరంగల్ ఇంచార్జి అయితం నగేష్, వరంగల్ పౌర స్పందన వేదిక కన్వీనర్ నూర సంపత్ పటేల్ హాజరై ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వన ప్రేమికుడైన రాజన్న మన నుండి దూరమై సంవత్సరం కావస్తున్నా ఆయన ఆశయాలను మనం కొనసాగించాలన్నారు. ఎప్పుడు ప్రజల తరఫున ఉండి ప్రజల కష్టసుఖాల్లో భాగమై పాలకుల వైపు కాకుండా ప్రజల తరఫున పోరాటాలు కొనసాగించేవాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమిడి శ్రీనివాస్ పటేల్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష

- కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి
- హనుమకొండలో సీపీఐ వినూత్న నిరసన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణకు నిధులు తీసుకురావడంలో విఫలమైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపై సోమవారం హనుమకొండ కాళోజీ సెంటర్ లో సీపీఐ చేతిలో చిప్పలతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తోందన్నారు. ఏపీ పునర్విభజన చట్టం అమలును బీజేపీ నిర్లక్ష్యం చేసిందని, నిర్లక్ష్యానికి గురైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులోని తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించలేదన్నారు. లక్షలాది మంది యువకులకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రాజెక్టును మూలకు పడేయడం దారుణం అన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పెరుగుతున్న అసమానతలు, ప్రాంతీయ అసమానతలు భారత ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన సమస్యలు అయినప్పటికీ బడ్జెట్ వాటిని పరిష్కరించడంలో విఫలమైందన్నారు. భారతీయ రూపాయి విలువ మునుపెన్నడూ లేనంత కనిష్ట స్థాయికి పడిపోయిందని, విదేశీ రుణాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లింగ సమానత్వం, సామాజిక న్యాయ సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందని, బడ్జెట్ లో పేదరికం శూన్యం అని చెప్పినా వాస్తవానికి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి సంఖ్య పెరుగుతోందన్నారు. ఇప్పటికైనా తెలంగాణకు బడ్జెట్ లో సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.జ్యోతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, యేషబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, బత్తిని సదానందం, కండె నర్సయ్య, ఎదునూరి వెంకట్రాజం, రాజారపు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన స్నేహితుడు

### దాతలతో కలిసి ఆదుకున్న మిత్రులు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** అనారోగ్యానికి గురైన స్నేహితుడి ప్రాణాలు రక్షించేందుకు యువత ముందుకు వచ్చారు. ఊహించని విధంగా బ్రెయిన్ స్ట్రోక్ కి గురైన వ్యక్తిని కాపాడేందుకు పట్టణ ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ఇలా అందరూ అందించిన సహకారంతో రెండు రోజుల్లోనే రూ.1.10 లక్షలను సమకూర్చి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. డోర్నకల్ పట్టణంలోని తొమ్మిదవ వార్డు నివాసి రెడ్డబోయిన శ్రీనివాస్ గత నాలుగు రోజుల క్రితం హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ కి గురై హైదరాబాద్ లోని ఏఐజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స నిమిత్తం 10 లక్షల రూపాయలు అవసరముండగా బాధిత కుటుంబ సభ్యులు ఐదు లక్షల చెల్లించి వైద్యం అందిస్తున్నారు. విషయం అందుకున్న శ్రీనివాస్ స్నేహితులు బాధితుడిని ఆదుకునేందుకు ముందుకు రావాలని వాట్సాప్ గ్రూపులలో మెసేజ్ లు పంపించారు. దీనికి స్పందించిన అనేకమంది యువకులు, పట్టణ ప్రముఖులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం అందించారు. పలువురు అందించిన ఆర్థిక సహాయాన్ని సోమవారం ఆసుపత్రికి చేరుకున్న స్నేహితులు మామిడి నాగరాజు, సాంబమూర్తి, మధు, రాములు కలిసి కుటుంబ సభ్యులకు అందించారు.

## నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లాఅధ్యక్షుడిగా రెండోసారి నియామకమైన సందర్భంగా సోమవారం 19వ డివిజన్ కాశిబుగ్గ డివిజన్ అధ్యక్షుడు మామిడాల సతీష్ కట్టర్ గంట రవి కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు.

## పబ్లిక్ హెల్త్ ఏఈకి సన్మానం



**వరంగల్ వాయిస్, జయశంకర్, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన బొట్ల రాజయ్య కుమారుడు బొట్ల రజినీకర్ పబ్లిక్ హెల్త్ విభాగంలో ఏఈ ఉద్యోగం సాధించినందుకు ఎమ్మార్పీఎస్ –టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి అహర్నిశలు కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించిన రజినీకర్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో రజినీకర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు జన్ను సంజీవ్ మాదిగ, నాయకులు రఘు, సాంబయ్య, స్వామి, సదానందం, సుధాకర్, మొగిలి, రాములు, రాజేష్, యుగేందర్, రాజు, శంకర్, శ్రావణ్, సురేష్, జన్ను కిరణ్, పొన్నం సూర్యం, సలందర్ పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పోస్టర్ ఆవిష్కరణ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల కాలంలో క్యాన్సర్ రోగులు నానాటికి పెరుగుతున్నారని, ముఖ్యంగా స్త్రీలలో సెర్వికల్, ఓవరియన్, బ్రెస్ట్, చర్మ క్యాన్సర్లు వస్తున్నాయని ప్రధానంగా బ్లడ్ క్యాన్సర్ రోగులు కూడా పెరుగుతున్నారని డాక్టర్ అమతుల్ హఫ్సా అన్నారు. సోమవారం హంటర్ రోడ్డు మెడికవర్ హాస్పిటల్ లో మహిళల కోసం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమతుల్ హఫ్సా మాట్లాడుతూ ఇటీవల మారుతున్న జీవనశైలిలో భాగంగా ఈ క్యాన్సర్లు వస్తున్నాయి. కాబట్టి, 40 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళా తప్పని సరిగా హెల్త్ చెకప్ లు చేయించుకోవాలని, ఏ వ్యాధినైనా మనం ముందస్తుగా గుర్తించడం అనేది ప్రాముఖ్యమన్నారు. కుటుంబంలో క్యాన్సర్ నేపథ్యం ఉన్నవారు, తీవ్రమైన వెన్ను నొప్పి, కడుపు నొప్పి, తరచుగా జ్వరం రావడం, అధిక రుతుస్రావం, అధిక మోతాదులో వైట్ డిశ్చార్జ్ (తెల్ల బట్ట), రుతు విరతి తరువాత రక్తస్రావం, యోని నుంచి ద్రవము స్రవించుట, చనుమొనల నుంచి ద్రవము స్రవించుట, రొమ్ముల మీద చంక కింద గడ్డలతో బాధపడుతున్నవారు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ నెల 28 వరకు సమయం మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5గంటల వరకు (ఆదివారాలు, ప్రభుత్వ సెలవు దినాలు మినహా) హనుమకొండ హంటర్ రోడ్డు మెడికవర్ హాస్పిటల్స్ లో ఇన్వెస్టిగేషన్స్ & కన్సల్టేషన్ బీపీ, బరువు, ఎత్తు, బ్లడ్ షుగర్ టెస్ట్, ప్యాప్స్మియర్, గైనకాలజిస్ట్ కన్సల్టేషన్ వైద్య సేవలు అందించడం జరుగుతుందని డాక్టర్ అమతుల్ హఫ్సా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ నమ్రత, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హరినాథ్ గుప్తా పాల్గొన్నారు.

## మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని సర్వాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామానికి చెందిన దండు సుధాకర్ సోమవారం పరకాల డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడిన మారుమూల అటవీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఉన్న నేటి రోజుల్లో డిపో పరిధిలో కూతవేటు దూరంలో ఉన్న సర్వాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామంలోని రైతులు, విద్యార్థులు ,ఉపాధి నిమిత్తం పరకాల, హనుమకొండకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి తొందర్లోనే సర్వాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సుధాకర్ తెలిపారు.

# కులగణన రిపోర్టు ఆమోదయోగ్యం కాదు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బీసీ జనాభాను తక్కువ చేసి చూపించటం అశాస్త్రీయం, ఆమోదయోగ్యం కాదని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా తెలియజేశారు. సోమవారం బాలసముద్రంలో బీసీ జాక్ జిల్లా చైర్మన్ దారబోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ కులగణన రిపోర్టులో బీసీలను 46.25 శాతంగా చూపించటం అంటే బీసీల వాస్తవిక లెక్కలను మరుగుపరచటమే అని అభిప్రాయపడ్డారు. 2015లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 51 శాతం ఉన్నారని చెబితే పది సంవత్సరాల తర్వాత పెరగాల్సిన బీసీ జనాభా 46 శాతానికి ఎలా తగ్గిందని ప్రశ్నించారు. రాష్ట్ర జనాభా 4.10 కోట్లుగా ఉంటే సర్వే రిపోర్ట్ లో మాత్రం రాష్ట్ర జనాభా 3.54 కోట్లుగా చూపించారు అంటే రాష్ట్రంలో జనాభా తగ్గినట్లుగా బీసీ జనాభా శాతం తగ్గినట్లుగా చూపించటం ఎంతవరకు సమంజసమన్నారు. మైనార్టీ బీసీలతో కలిపి రాష్ట్రంలో బీసీ జనాభా 62 శాతంగా ఉంటే సర్వేలో మాత్రం 56 శాతంగా చూపించటం బీసీలకు నష్టం చేయటమే కాబట్టి సమగ్రంగా లేని కులగణన రిపోర్టును వ్యతిరేకిస్తున్నామని, పునఃసమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నేత నూతనకంటి ఆనందం, ఎదునూరి రాజమౌళి, ఎంబీసీ నాయకులు పాలడుగుల సురేందర్, చిన్నాల యశ్వంత్ యాదవ్, ఎర్రబొజ్జు రమేష్, దాడబోయిన శ్రీనివాస్, వినయ్ చారి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, ఫిబ్రవరి 03 2025

# నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

- ఎనిమిది మందిపై కేసు నమోదు
- 46 లీటర్ల నాటుసారా స్వాధీనం



**వరంగల్ వాయిస్, ములుగు :** నాలుగు ఎక్సైజ్ టీమ్‌లు సివిల్ పోలీస్‌లు కలిసి సంయుక్తంగా సోమవారం ములుగు, వెంకటపురం మండలాల్లోని ఏడు గ్రామాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ములుగు మండలంలోని మల్లంపల్లి, జకారం, అబ్బాపూర్, శ్రీరాములపల్లి, వెంకటపురం మండలంలోని ఎంచన్‌చర్లపల్లి, మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామాల్లో దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో 46 లీటర్ల నాటుసారాను, 150 కేజీల పంచదారను, 4 కేజీల యేస్టు, 1300 లీటర్ల బెల్లం పానకం, మూడు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. పట్టుకున్న సామాగ్రి విలువ రూ. 5 లక్షల మేర ఉంటుంద`ని అంచనా వేశారు. ఈ దాడుల్లో హైదరాబాద్ ఎస్ టీఎఫ్ బీ టీమ్ లీడర్ ప్రదీప్‌రావు, ఎస్సై బాలరాజు, ములుగు ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సుధీర్ బృందం, డీటీఎఫ్ భూపాల్పల్లి రాజసమ్మయ్య, లింగయ్య బృందం, ఎసీ ఎన్ ఫోర్స్‌మెంట్ సీఐ రజిత బృందం, వెంకటాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై బృందం నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించారు. నాటు సారా బట్టీలపై దాడులు నిర్వహించడం పట్ల ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి సిబ్బందిని అభినందించారు.

# దాసరి కల్పనకు కలెక్టర్ చేతుల మీదుగా ఘన సన్మానం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల న్యూ ఢిల్లీలో నిర్వహించిన జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలకు శాయంపేటకు చెందిన స్వయం సహాయక సంఘ సభ్యురాలు దాసరి కల్పనకు ఆహ్వానం లభించింది. దాసరి కల్పన స్వయం శాఖ సంఘంలో చేరి అంచెలంచలుగా ఎదిగి, గ్రామ సంఘం, బ్యాంకు లింకేజీ ద్వారా అనేక జీవనోపాదులను సృష్టించుకుని, ప్రస్తుతం నాన్ ఓవెన్ బాగ్స్ తయారీ యూనిట్ ను రూ. 20 లక్షలతో శాయంపేటలో ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదిగారు. తను ఈరోజు నెలకు రూ.10 లక్షల టర్నోవర్ కలిగి సంవత్సరానికి కోటి 20 లక్షల టర్నోవర్ తో విజయవంతంగా తన యూనిట్ ని నిర్వహిస్తోంది. తనతో పాటు 8 మంది పేద మహిళలకు ఉపాధి అవకాశం కల్పిస్తోంది. ఈ రకంగా స్వయం సహాయక సంఘం నుంచి గొప్పగా ఎదిగినటువంటి మహిళలను గుర్తించి సెర్ప్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో 26-01-25న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం లభించింది. తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది లక్పతి ధీదీలు పాల్గొనగా అందులో కేంద్ర మంత్రులతో ముఖాముఖిలో పాల్గొనేందుకు దాసరి కల్పనమాత్రమే ఎంపిక కావడం విశేషం. తను నిర్భయంగా జాతీయ భాషలో తన సక్సెస్ స్టోరీని కేంద్ర మంత్రుల ముఖాముఖిలో చర్చించింది. సాధారణ పేద మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా ఈ ఘనత సాధించిన దాసరి కల్పనను సోమవారం కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ఎం.శ్రీను, అడిషనల్ డీఆర్డీఓ సుధీర్, డీపీఎంలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

# వేద వ్యాస స్కూల్లో ఘనంగా అక్షరాభ్యాసం




**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస హైస్కూల్లో సోమవారం వసంత పంచమి సందర్భంగా ఃచిన్న పిల్లలకు అక్షరాభ్యాసం సరస్వతి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదంపండితుడు రఘు హాజరై ఐదు సంవత్సరాల లోపు విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం విజయవంతంగా జరిపించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదవ్యాస స్కూల్ కరస్పాండెంట్ పోశాల వీరమల్లు మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా నాలుగు ఐదు సంవత్సరాల పిల్లలకు ఈరోజు అక్షరాభ్యాసం నేర్పిస్తే బాగుంటుందని, ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు చిన్నపిల్లలను తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాదాపు 35మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించటం జరిగిందని పేర్కొన్నారు. వేద వ్యాస స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వరంగల్ వాయిస్, మల్లంపల్లి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2005-2006 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. రాబోయే రోజుల్లో ఒకరికొకరం అండగా ఉండాలని తీర్మానం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో కలిసి పాఠశాల ఆవరణలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూపరాణి, శేషగిరి సుదర్శన చారి, వెంకటాచలం, నవీన్ తోపాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం మరింత కష్టపడి పని చేస్తా..

◆ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలోని 2వ వార్డులో యువ నాయకులు తూనం శ్రవణ్ ఆధ్వర్యంలో శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, యువ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున హాజరై ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసి, సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ.. శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారు. ఆమె నాయకత్వంలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరగబోతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినాన్ని ఇంత ప్రేమతో జరిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సహాయం చేయడం, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం వంటి మంచి పనులు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం మరింత కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో ప్రముఖ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువత, మహిళా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. స్వీట్లు పంపిణీ చేసి, వేడుకలను మరింత ప్రత్యేకంగా మార్చారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు మరిన్ని విజయాలను సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, స్థానిక మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రాం చంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం, ప్రసాదరెడ్డి, విజయ్ పాల్ రెడ్డి పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన కార్పొరేటర్ పల్లం పద్మ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి సోమవారం కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో స్థానిక డివిజన్ లో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించగా ఈ హెల్త్ సెంటర్ కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సహకారంతో భవన నిర్మాణం కోసం నిధులు మంజూరైనప్పటికీ నిర్మించడానికి స్థలం లేకపోవడంతో స్థానిక డివిజన్ లో ఉన్న ఓరుగల్లు జిల్లా సహకార సేవ సంఘం 20 గుంటలు భూమిని ఆస్పత్రికి కేటాయించాలని వినతి పత్రం అందజఏశారు.

# మైసమ్మ దేవాలయంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, కరీంబాద్ :** వరంగల్ కరీంబాదులోని గత సంవత్సరం నిర్మించిన మైసమ్మ దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా సోమవారం గోనె రాంప్రసాద్ హకారంతో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి 32 డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ముఖ్య అతిథిగా హాజరై అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డిని కలిసిన బీజేపీ నేతలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో దామెర మండల బీజేపీ నేతలు సోమవారం నూతనంగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కొలను సంతోష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ మాజీ మండలాధ్యక్షులు బలవంతుల రాజు, ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి భయ్యాపైడి, బీజేవైఎం అధికార ప్రతినిధి ఊగ సాయి కృష్ణ, ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ శ్రవణ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బండి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రంలో గుట్టపు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ధర్మసాగర్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరసింగరావు పాల్గొని గెలుపొందిన జట్లకు నగదు బహుమతులను, ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా గుట్టపు ప్రసాద్ మాట్లాడుతూ మరో మూడు నెలల తర్వాత మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ యాసిన్, బొడ్డు ఈమాన్, మాజీ క్రీడాకారులు నంగునూరి వేణు, ఇస్మాయిల్, అనిల్, ధర్మసాగర్ మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జాలిగాపు శ్రీనివాస్, ముజ్జు, చందు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర తిరగరాసిన యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని కంటాయపాలెం గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోకటి వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి యశస్విని రెడ్డి గత చరిత్రను తిరగరాశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు ఆకుల వెంకన్న, బొమ్మగాని ఉపేందర్, వేర్పుల సంపత్, మందాపూరి చంద్రమౌళి, కుమారస్వామి, బాలు, వీరసోములు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హలో మాదిగ.. చలో హైదరాబాద్



**వరంగల్ వాయిస్, జయశంకర్, భూపాలపల్లి :** మండల కేంద్రంలో ఫిబ్రవరి 7న జరగబోయే బహిరంగ సభ వాల్ పోస్టర్ సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మైస రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల నాయకులు చిలివేరు సంపత్, రాష్ట్ర నాయకుడు మైస రమేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం విజయవంతం చేసి ఏబీసీడీ వర్గీకరణకు మండలంలోని ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, నాయకులు, హైదరాబాద్ కు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ మోరే భిక్షపతి, రొంటాల చిరంజీవి, మల్యాల భద్రయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం



**వరంగల్ వాయిస్, దామెర :** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డిమాట్లాడుతూ కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం ఉన్నప్పటికీ ఆ మేరకు కూడా నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ. 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దుర్శెట్టి భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు, జక్కుల రాణి రవీందర్, జన్ను స్వప్న రామచందర్, మండల యూత్ అధ్యక్షుడు సుధాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పలకల పంపిణీ



**వరంగల్ వాయిస్, కరీంబాద్ :** స్థానిక డివిజన్ దాసరి వాడలోని అంగన్వాడీ సెంటర్ టీచర్ కళ్యాణి ఆధ్వర్యంలో బైరి శ్రీలత, అఖిల సహకారంతో పలకల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి హాజరై పిల్లలకు పలకలు అందజేశారు.

# ఏఐపీఈయూ గ్రూప్ సి మహాసభలు జయప్రదం

### ● రాష్ట్ర అధ్యక్షుడిగా మహేందర్ ఎన్నిక

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్ సీ రాష్ట్ర మహాసభలు ఈ నెల 1 నుంచి 2 వరకు హైదరాబాద్ చిక్కడపల్లిలోని రాష్ట్ర సంఘ భవనంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మహాసభలకు జాతీయ తపాల ఉద్యోగుల సమాఖ్య మాజీ సెక్రటరీ జనరల్ కామ్రేడ్ ఆర్ ఇన్ పరాశర్, అఖిల భార తపాల ఉద్యోగ సంఘం గ్రూప్ సీ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ నరేష్ గుప్తా, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ ముఖ్య అతిథులుగా, ఆర్4 సంఘం మాజీ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ పి.సురేష్, ఆర్ ఫోర్ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ ముక్తారహమ్మద్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎండీ అజీజ్, అడ్మినిస్ట్రేషన్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ శ్రీకాంత్ ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సమాఖ్య జాతీయ మహిళా కమిటీ సభ్యురాలు కామ్రేడ్ అనూష గౌరవ అతిథులుగా పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ ఉన్నత కార్యదర్శి ఎన్ఎఫ్పీఈ కామ్రేడ్ ఆర్ఎన్ పరాషర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫైడ్ పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి కొనసాగించాలని, ఎనిమిదవ వేతన కమిటీ ద్వారా కనీస వేతనాన్ని రూ.18 వేల నుంచి 45 వేలకు పెంచి జనవరి 26 నుంచి నూతన వేతనాలను ఉద్యోగులకు అమలు పరచాలని, గ్రూప్ సి ఉద్యోగులను కేడర్ రిస్రక్చర్ చేసి గ్రేడ్ పే సవరించాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కారుణ్య నియామక క్రింద ఐదు శాతం నుండి 100 శాతం నియామకాలను చేపట్టాలన్నారు. కోవిడ్ కాలంలో నిలిపివేసిన 18 నెలల డీఏ/ డీఆర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అశాస్త్రీ మైనటువంటి టార్గెట్లను ఉద్యోగులకు ఇచ్చి మానసికంగా వేధించడం ఆపివేయాలని, ఉద్యోగుల సంక్షేమం కోసం న్యాయమైన కోర్కెల కోసం , ఉద్యోగుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి సంఘాలపైన, ఆ సంఘాలకు న్యాయకత్వం వహిస్తున్నటువంటి నాయకులపైన







కక్ష సాధింపు చర్యలను వెంటనే ఆపివేయాలని, తపాల శాఖ ప్రైవేటీకరణ ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 17 డివిజన్లు, ఆరు బ్రాంచ్ లకు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి సుమారు 300 మంది ప్రతినిధులు పాల్గొని వారి డివిజన్లకు సంబంధించిన రిపోర్టును సమర్పించడం జరిగింది. ఆయా డివిజన్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ఈ సమావేశం దృష్టికి ప్రతినిధులు తీసుకువచ్చారు.

**నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక..**







ఈ సమావేశాలలో రానున్న రెండు సంవత్సరాల గాను నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రతినిధులు ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా హుజురాబాద్ నుంచి యు. మహేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంగారెడ్డి డివిజన్ నుంచి ఏ.శ్రవణ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా హైదరాబాద్ సిటీ డివిజన్ నుంచి ఎన్.రాఘవేంద్ర గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎం. నాగేశ్వరరావు (సౌత్ ఈస్ట్ డివిజన్ ), ఎస్.రవీందర్ రెడ్డి (సికింద్రాబాద్ డివిజన్), బి.రామకృష్ణ (నల్గొండ డివిజన్), పి.ఉపేందర్ (నిజామాబాద్ డివిజన్), సహాయ కార్యదర్శులుగా జే.కుమారస్వామి (హనుమకొండ డివిజన్), ఎ.వెంకటస్వామి (ఆదిలాబాద్ డివిజన్), ఎ.జనాభాయ్ (హైదరాబాద్ జీపీఓ), కె.నరసింహులు (మహబూబ్ నగర్ డివిజన్), వి.దిలీప్ (కరీంనగర్ డివిజన్), సహాయ ఆర్థిక కార్యదర్శిగా డి.సతీష్ (ఖమ్మం డివిజన్), ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కె.సుధాకర్ (వరంగల్ డివిజన్), కె.నరసింహ (వనపర్తి డివిజన్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ రాష్ట్రాలకు బడ్జెట్ లో మొండి చేయి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**వరంగల్ వాయిస్, పరకాల :** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధుల కేటాయింపులో మొండి చేయి, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన నిరసన ర్యాలీ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు దోమ్మటి సాంబయ్యతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరిప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్ష్యతోనే రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టేలా రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని, బీజేపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. 2028లో డి లిమిటేషన్ జనాభా ప్రాతిపదికన చేస్తామని కేంద్రం అంటుందని, దీంతో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరగబోతుందని తెలిపారు. కేసీఆర్ రాజ్యాంగాన్ని మారుస్తానని అంటే ప్రజలు ఫాం హౌస్ కు పరిమితం చేశారని, రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న బీజేపీని ఇంటికి పంపే రోజులు దగ్గరలో ఉన్నాయని జోస్యం చెప్పారు. బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని ప్రజలందరిలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోయడ భాస్కర్. ఆత్మకూర్, నడికూడ, పరకాల, దామెర, మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్నెం తిరుపతిరెడ్డి, బొల్లే భిక్షపతి, బొజ్జం రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.


## సతీష్ సేవలు అభినందనీయం



**వరంగల్ వాయిస్, కేయూ :** ఎందరో విద్యావంతులను చేసిన ఉపాధ్యాయుడు కనుకుంట్ల సతీష్ సేవలు అభినందనీయమని రిటైర్డ్ పీజీ హెచ్ఎం ఘంటా రామ్ రెడ్డి అన్నారు. సోమవారం భీమారంలో జరిగిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా 41 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎందరినో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. నీరుకుల్ల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నీరుకుల్ల పాఠశాల పూర్వ విద్యార్థి మంగ రాజన్న అధ్యక్షత వహించగా, జల్లారపు రామస్వామి కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న కె.సతీష్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుందూరు నరసింహారెడ్డి, రామ్ నరసింహ చారి, ఈ. నరసింహారెడ్డి, ఐ.కృష్ణారెడ్డి, ఎం.సదానందం, ఎన్.సంపత్, పెరుమాండ్ల సాంబమూర్తి, కోటగిరి శ్రీనివాస్, మనోహర్, సీహెచ్ రవి, పొన్నగంటి రమేష్, పావుశెట్టి సంతోష్, డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, పసుల వెంకటస్వామి, కోల రాజేందర్, కోటిలింగం, ఏ.రమేష్, సుద్దాల రాజేందర్, అర్షం సదానందం, పావుశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



గడ్డం కేశవమూర్తి

75 Happy Birthday



# విశ్వసనీయతకు మారుపేరు..
# గడ్డం లక్ష్మీనారాయణ












- విద్యుత్ సంస్థలో విశిష్ట సేవలు
- తన పనితీరే ఆయనకు ప్రత్యేక గుర్తింపు
- కష్టపడి పైకి ఎదిగిన తీరు ఆదర్శనీయం
- సేవాకార్యక్రమాల్లోను ముందు

**ఆయనది సాదాసీదా జీవితం. ఆహార్యం భిన్నం. చూపు ,నడక, వ్యవహార శైలి విభిన్నం. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులతో ఎంతో ఆత్మీయతను పంచుకునే ఆయనే.. ఎన్ పీడీసీఎల్ రిటైర్డ్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గడ్డం లక్ష్మీనారాయణ. చిరునవ్వుతో ప్రతి ఒక్కరిని పలకరించే ఆయనలో ఏమాత్రం గర్వం ఉండదు. అందరితో కలిసి మెలసి ఉంటారు. మనసులో అనుకున్నది తప్పక సాధిస్తారు. విశ్వసనీయత, చక్కటి పని తీరు ద్వారా విద్యుత్ సంస్థలో ఆయన మంచి పేరు సంపాదించుకున్నారు. సంస్థ ఆదాయ, వ్యయాలపై పూర్తి అవగాహన కలిగిన ఆయన సరస్వతి పుత్రుడు. ఆయన కష్టపడి ఎదిగిన తీరు అందరికీ ఆదర్శం. ముఖ్యంగా అందరి చేత'లచ్చన్న' గా పిలిపించుకున్న ఘనత ఆయనకు దక్కింది.**

## బాల్యం..

గడ్డం లక్ష్మీనారాయణ 1950 ఫిబ్రవరి 3న నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా, నేటి హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గట్ల కానిపర్తిలో జన్మించారు. తల్లిదండ్రులు గడ్డం రామలక్ష్మి, సమ్మయ్య. వీరిది మధ్యతరగతి చేనేత కుటుంబం. ఆయనకు ఐదుగురు తమ్ముళ్లు, ఒక చెల్లెలు ఉన్నారు. తమ్ముళ్లంతా ఉన్నత విద్యలు అభ్యసించి వివిధ ప్రాంతాల్లో ఆర్థికంగా స్థిరపడ్డారు. వీరి తండ్రి గడ్డం సమ్మయ్య రెండు దశాబ్దాలు గట్ల కానిపర్తి గ్రామ సర్పంచిగా విశిష్ట సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు.1967 మే 12న మేనమామ కూతురు జయను వివాహం చేసుకున్నారు. కుమారుడు ప్రశాంత్, కోడలు స్వప్న, ముగ్గురు మనుమరాళ్లు సంహిత, స్నికిత, శ్రీవాణి ఉన్నారు. వీరు వరంగల్ పబ్లిక్ స్కూల్లో విద్యనభ్యసిస్తున్నారు. మనుమరాళ్లతో లచ్చన్న , సతీమణి జయ సంతోషంగా కాలం గడుపుతున్నారు. లక్ష్మీనారాయణ లో తండ్రి సమ్మయ్య పూర్తి పోలికలు ఉన్నాయని గ్రామస్తులు అంటుంటారు.

## విద్యాభ్యాసం..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ చోట్ల లక్ష్మీనారాయణ విద్యాభ్యాసం కొనసాగింది. 1955లో ఓనమాలు దిద్దుకున్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు స్వగ్రామం గట్ల కానిపర్తిలో చదివారు. ఆరు, ఏడు తరగతులను హనుమకొండ లోని మచిలీ బజార్ ప్రభుత్వ పాఠశాలలో, ఎనిమిదో తరగతి నుంచి హెచ్ ఎస్ సీ వరకు ఆత్మకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభ్యసించారు. 1966 లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పీయూసీ, ఆ తర్వాత బీకాం డిగ్రీ పూర్తి చేశారు.

## ఉద్యోగ ప్రస్థానం..

ఉన్నత చదువులు పూర్తి కాగానే లక్ష్మీనారాయణ 1967 నుంచి 1970 జనవరి 10వ తేదీ వరకు హైదరాబాదులోని'ఆప్కో'చేనేత సంస్థలో క్లర్క్ గా సేవలందించారు. తరువాత రాష్ట్ర విద్యుత్ సంస్థలో ఎల్ డీసీగా ఉద్యోగం లభించడంతో ఆప్కో ఉద్యోగానికి రిజైన్ చేశారు. ఆ ఉద్యోగంలో చేరుదామని వచ్చేసరికి కొన్ని కారణాలవల్ల అది చేజారింది. అయినా ..మూడేళ్లపాటు ఆ సంస్థలో ఎన్ఎంఆర్ గా పని చేశారు. 1973 అక్టోబర్ 18న హనుమకొండ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసులో ఎల్ డీసీగా జాయిన్ అయ్యారు. పుష్కరకాలం హనుమకొండలో సేవలందించిన పిదప 1985లో జనగామ ఈఆర్ ఓకు బదిలీ అయ్యారు. మూడేళ్లు అక్కడ పనిచేసిన తర్వాత 1988లో జనగామ నుంచి హనుమకొండలోని డివిజన్ ఆఫీసుకు బదిలీపై వచ్చారు. 1992లో యూడీసీగా పదోన్నతి పొంది మళ్లీ జనగామకు బదిలీపై వెళ్లారు. 1995లో తిరిగి జనగామ నుంచి వరంగల్ డివిజన్ కార్యాలయానికి బదిలీపై వచ్చారు. 2000 సంవత్సరంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది హనుమకొండలో ఎస్ సీ ఆఫీసులో రెండున్నర సంవత్సరాలు సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. 2002 అక్టోబర్ 2న మెడికల్ ఇన్ వాలిడేషన్ రిటైర్మెంట్ తీసుకోవడంతో వారి అబ్బాయి గడ్డం ప్రశాంత్ కు అదే సంస్థలో ఉద్యోగం లభించింది. ప్రస్తుతం ఆయన హనుమకొండలోని కార్యనిర్వహణాధికారి కార్యా లయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. విద్యుత్ సంస్థలో క్లర్క్ నుంచి జేఏఓ వరకు విశిష్ట సేవలు అందించిన గడ్డం లక్ష్మీనారాయణ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. వివిధ సందర్భాలలో సన్మానాలు పొందారు.

## సేవా పథంలో...

ప్రజల మన్ననలు పొందిన గడ్డం లక్ష్మీనారాయణ చిన్నతనం నుంచి సేవాపథంలో ముందున్నారు. 2007 నుంచి ఎన్ పీడీసీఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో కీలకంగా పనిచేస్తున్న ఆయన కొంతకాలం ఆఫీస్ కార్యదర్శిగా సేవలందించారు. ప్రస్తుతం రీజనల్ కమిటీకి కోశాధికారిగా వ్యవహరిస్తూ ఉద్యోగ విరమణ పొందిన వారికి తగిన సలహాలు, సూచనలిస్తున్నారు. అలాగే దైవభక్తి మెండుగా కలిగిన ఆయన పుట్టి పెరిగిన గట్లకానిపర్తి గ్రామంలోని ఇంటి ఇలవేల్పు శ్రీ భోగేశ్వర, చంద్రమౌళీశ్వర స్వామి ఆలయాన్ని పునరుద్ధరించడంలో ప్రముఖ పాత్ర పోషించారు.2015లో పూర్తిగా శిథిలావస్థకు చేరినఈ ఆలయాన్ని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, భక్తుల సహాయ సహకారాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఉన్న ఆయన ప్రతి మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి శివ కళ్యాణం చేస్తున్నారు.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, ఫిబ్రవరి 03, 2025



# తెలంగాణపై కేంద్రం వివక్ష సరికాదు

- అశోక జంక్షన్ లో కాంగ్రెస్ భారీ నిరసన
- బీజేపీ తీరు మారకుంటే పోరాటాలే



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా వివక్ష చూపడపట్ల అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో హనుమకొండ జిల్లా అశోక జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం సరికాదన్నారు. ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్న నిధులు తేవడం వారి పనితనానికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి వందల కోట్లు టాక్స్ రూపంలో కడుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు మంజూరు చేయకపోవడం దారుణమని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు, ఎన్ డీఏ కూటమి పాలిత రాష్ట్రాల్లో అధిక నిధులు విడుదల చేయడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్యవంతులని బీజేపీ వ్యవహారాన్ని గమనిస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీరు మారకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవి, మామిండ్ల రాజు, సయ్యద్ విజయశ్రీ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అంకుస్, బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, లీగల్ సెల్ రాజ్ కుమార్ నాయకులు పులి రాజు, కూర వెంకట్, మార్క విజయ్, సారంగం, నసీం జా, కుర్షిద్, నలుబోల సతీష్, చీకటి ఆనంద్, డాక్టర్ శ్రవణ్, నల్ల సత్యనారాయణ, బాబాయ్, ధనుంజయ్, కోన శ్రీకర్, జాఫర్, హరిసింగ్, అరూరి సాంబయ్య, మేరీ, మున్నీ, సుగుణ, అనిల్, లహరి, రేవతి, సుకన్య, శ్వేత డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, ఓరుగంటి పూర్ణ, మనోహర్, రమేష్, దర్గా రవి, కొండ నాగరాజు, ఆంజనేయులు, తౌటం రవీందర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## బాలా మానసాదేవి సహిత ద్వాత్రిమృద్ధణపతి దేవాలయానికి భూమిపూజ

**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామం శివారులో చెన్నకేశవ స్వామి సమీపంలో సుమారు మూడు ఎకరాలలో బాలామానసాదేవి సహిత ద్వాత్రిమృద్ధణపతి దేవాలయానికి భూమిపూజ పీఠాధిపతి లక్ష్మి నారాయణ గురు భవాని ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్యలు హాజరయ్యారు. అనంతరం దేవాలయ నిర్వాహకులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి లక్ష్మి నారాయణ గురు భవాని మాట్లాడుతూ భక్తి మార్గంలో ప్రశాంతత ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాల మానసా మహా విద్యా పీఠం కోశాధికారి వనిత అరుణ్ దంపతులు, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి మన్నెం ప్రకాష్ రెడ్డి, దుర్శెట్టి భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ శంకర్, రాజేందర్, కిరణ్, కార్యకర్తలు, భక్తులు, విద్యా పీఠం వారు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ దుయ్యబట్టారు. ఢిల్లో నాంగ్లోయి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రోహిత్ చౌదరి విజయం కోసం బండి సుధాకర్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ పార్టీ, ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ పార్టీల నాయకులు పరస్పర రాజకీయ విబేధాలతో ఢిల్లీ అభివృద్ధిని మరిచిపోయి, అభివృద్ధి నిరోధకులుగా మారారన్నారు. సెంట్రల్ ఢిల్లీలో నెహ్రూ కుటుంబం వారి సొంత భూములను ప్రజల కోసం ఇచ్చి అభివృద్ధి చేశారన్నారు. ఢిల్లీ ప్రజలు ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకొని అభివృద్ధి నిరోధక ఆప్, బీజేపీ పార్టీలను తిరస్కరించి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని బండి సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు.

# జ్ఞాన సరస్వతి పీఠంలో అక్షరాభ్యాసాలు





- వసంత పంచమి వేళ పోటెత్తిన భక్తులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ భద్రకాళి దేవస్థానం సమీపంలోని శ్రీ జ్ఞాన సరస్వతి పీఠంలో వసంత పంచమి సందర్భంగా వేలాది మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేశారు. వేకువజాము నుంచే జ్ఞాన సరస్వతి పీఠంలో భక్తులు కనిపించారు. పుణ్యస్నానాలు ఆచరించి, సరస్వతి అమ్మవారిని దర్శించుకుని చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు జరిపించారు.

వేదమూర్తులైన బ్రాహ్మణులు, భక్తులు, భక్తిశ్రద్ధలతో జ్ఞాన సరస్వతి పూజ చేశారు. స్వర్గీయ ఉమాశంకర్ పండిట్ రెండున్నర దశాబ్దాల క్రితం శ్రీ విద్యా ఉపాసన చేసి చిన్నారుల భవిష్యత్తు కోసం భద్రకాళి రోడ్డులో చిన్న కుటీరంలో శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. తదనంతరం వారి కుమారుడు బ్రహ్మశ్రీ పవన్ కుమార్ శర్మ ఈ పీఠాన్ని దినదినాభివృద్ధి చేశారు. అంతేగాక వసంత పంచమి రోజు సరస్వతి దేవి అమ్మవారికి అభిషేకం చేసిన తేనెతో చిన్నపిల్లలకు నాలుకపై బీజాక్షరాలను లిఖిస్తున్నారు. అలాగే వ్యక్తిగత, జాతక అంతర్గత దోష నివారణ అర్థం వేద పండితులచే శాంతి హోమం, చండీయాగాలు, పాశుపత హోమాలు, అశ్లేష బలి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## కోటగుళ్లలో ఘనంగా వసంత పంచమి పూజలు

**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం గణపేశ్వరుడు, నందీశ్వరుడిని భవాని మాతను పట్టు వస్త్రాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. పూజ కార్యక్రమాల అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు నాగరాజు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.





## ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి ఆర్జిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం 71 దరఖాస్తులు అందజేశారని తెలిపారు. అట్టి ఆర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 71 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గణేష్, ఆర్డీవో నారాయణ, డీఆర్డీఓ మేన శ్రీను, జడ్పీ సీఈఓ విద్యాలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com